





ప్రజలకు ఏమి అవసరమో తెలుసుకుంటూ వారికి అనుగుణంగా వారి ఇండ్లలో మంచి జరిగినా చెడు జరిగినా వారింటి ఆడబిడ్డలాగ ముందుండి నడిపిస్తారు. ముఖ్యంగా మహిళలకు ఏ కష్టం వచ్చినా ఒక అక్కలాగ పక్కన ఉంటారు. శ్రీనగర్ పుట్టి ఎన్నో సంవత్సరాలు అయినా కానీ సరైన రోడ్లు లేవు తను ఎంపీటీసీ అయిన వెంటనే శ్రీనగర్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి ఆశ్రమం వరకు సుమారు రూ.30 లక్షల నిధులతో రోడ్డు వేయించిన ఘనత ఆమెది. ఇందిరానగర్ అంకాలమ్మ ఆలయం వద్ద రోడ్డులేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారు. తన సొంత ఖర్చులతో రోడ్డుకి గ్రావెల్ పోయించిన సూపర్ లీడర్ ఆమె. తరువాత అదే రోడ్డుకి సుమారు రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్డు వేయించారు. బతుకమ్మ ఆడుకోడానికి సుమారు రూ.15 లక్షల నిధులతో బతుకమ్మ ఘాట్ పెద్ద నిర్మాణం చేశారు. సాయినగర్‌లో సీసీ రోడ్లు డ్రైనేజీ కట్టించారు. డ్రైనేజీలు రోడ్లె కాకుండా నడిచే దారులలో ఉన్న విద్యుత్ స్తంభాలు తీయించి ప్రజల బాధలు తొలగించారు. అశోక్ నగర్ ఇందిరానగర్‌కి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ తీయించి వారి సమస్యను తొలగించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకాలు వచ్చినా ప్రజలకు అందేలా చేస్తారు ఎంతోమందికి రేషన్ కార్డులు పించన్లు, ఇండ్లు ఇప్పించారు. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న నేషనల్ హైవే బ్రిడ్జి గురించి కూడా ఎన్నో సార్లు డీఈఓ శైలజతో మాట్లాడి నాణ్యతతో కూడిన విదంగా తొందరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

**కోవిడ్ కష్టకాలంలో అమ్మలా ఆదరించిన పద్మ..**

ఎవరినీ ఏ ఆర్థిక సాయం అడుగకుండా తనకు ఉన్న దాంట్లో తమ సొంత ఖర్చులతో కరోనా లాక్ డౌన్ టైంలో నిత్యావసరాల సరుకులు పంచడమే కాదు స్వయంగా తానే వంట చేసి ఒక అమ్మ లాగ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలపాటు బోజనము పెట్టారు. వలస కూలీలకు కూడా భోజనం పెట్టినందుకు ఇప్పుడు ఉన్న ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు. ముస్లింల పండుగ, క్రిస్టియన్ల పండుగ, హిందువుల పండుగలకు పేదవారికి బట్టలు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేస్తారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఎన్నో సేవలు పైగా ఈ కుటుంబానికంటూ ఒక ఘన రాజకీయ నేపథ్యం ఉంది. చేతనైనంతలో అందరికీ మేలు చేసిన వ్యక్తిత్వాలు వారి సొంతం. ఈ మధ్యనే వినాయక చవితి పండుగ సందర్భంగా పేద వితంతువులకు 100 మందికి ఒక్కొక్కరికి 25 కిలోల లెక్కన అవికూడా మంచి బ్రాండ్ రైస్ ఇచ్చారు. ఇలా ప్రజా సేవలోనే మునిగి తేలుతున్న ఆమెను ఎన్నో అవార్డులు వరించాయి. అప్పుడు ఎంపీగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పలు అవార్డులు తీసుకున్నారు.





## పద్మ సేవలకు అవార్డుల పంట...







కొల్లు పద్మ సేవలకు గాను ఇప్పటికి అమెను అనేక అవార్డులు వరించాయి. ప్రధానంగా స్త్రీ శక్తి అవార్డు కలెక్టర్ గారి చేతుల మీదుగా తీసుకున్నారు. హరితమిత్ర అవార్డు, బెస్ట్ ఎంపీటీసీ అవార్డు, ఇంటర్నేషనల్ మహాత్మా గాంధీ అవార్డు, మదర్ థెరీస్సా అవార్డు, జ్యోతిరావు పూలే అవార్డు, సావిత్రిబాయి పూలే అవార్డు, సేవారత్న అవార్డు, మహిళా శిరోమణి అవార్డు ఇలా ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు. ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలి అన్నట్లుగా ఉంటుంది ఆమె. తన కుటుంబా న్ని ఒక పక్కన తనను గెలిపించిన ప్రజలను ఒక పక్కన రెండిరటినీ ఏ లోటు లేకుండా చూసుకుంటూ కుటుంబంలో మంచి బార్యగా అమ్మగా అత్తగా పొలిటికల్‌లో మంచి కార్యకర్తగా ఎంపీటీసీగా ప్రజలతో ఎమ్మెల్యేలతో ఎంపీలతో మంత్రులతో నాయకులతోనే కాకుండా అధికారులతో కూడా మన్ననలు పొంది శభాస్ అని అనిపించుకున్న సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ ఇలాగే నిండు నూరేళ్ళు పసుపు కుంకు మలతో ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సిరిసంపదలతో సుఖసం తోషాలతో పుట్టినరోజులు జరుపుకోవాలని మళ్ళీ మళ్ళీ ఎంపీటీసీగా ఆమె కావాలి అని కోరుకుంటూ కొల్లు వారి అభిమానులు ప్రజలు నేడు పలు ప్రాంతాల్లో ఆమె పుట్టన రోజు వేడుకలు జరుపుకునేందుకు సిద్ధపడ్డారు.

